ఎలిమెంటరీ స్కూల్ టీచరు: ఆ, ఆలు గట్టిగా అనలేవు. కడుపుకీ వీపుకీ మధ్య ఖాళీ ఉండదు. గాలిలో మాటలు తేలిపోవును.

బురఖారాయుడు: చరఖా బురఖాని నిర్విరామంగా నష్టము చేస్తుంది. టోపీ మాయదు, మారదు. బెల్లం తియ్యాగా ఉంటుందని మర్చిపోలేవు. పరోక్షంగా మన్మట్టికి సొంతదారుని కాగలవు. అసలుకి ఎసరు పెట్టగలవు. ఎవరేలా అనుకున్నా నీకు చీమకుట్టదు. వేషంలో దోషం రానియ్యవు.

రైతు: 'దున్నే వాడిదే భూమి' అనే నినాదం, అప్పుడప్పుడు వినబడుతూ వుంటుంది. అనగా చిత్తము భ్రమకి లోనగును. పొలంలో పని చేస్తావు. పట్టాలో నీ పేరుండదు. పన్ను నువ్వే కట్టవు. తట్టా, బుట్టా తప్ప ఇంకేవీ ఉండవు. పంట కంట చూడగలవు - పంట ఇంట్లోకి రాదు. (దున్నని వాడిదే భూమి!)

కూలీ: 'రైతు, కూలీ ప్రజారాజ్యం' అనే సంగీతంలో తన్మయుడివై పోతావు. పగలంతా పలుగుని శ్రమ పెట్టటంలో శ్రమపడతావు. చెమట కారును, ఆరును. దానికి నిలువ కట్టగల ధీమంతుడు లేడు, గ్రాసం, వాసం, వసనం గగన కుసుమాలని స్వానుభవ పూర్వకంగా గ్రహించ గలవు. కలికాలం ఆకలి తీరేకాలం కాదని తృప్తి పొందటానికి ప్రయత్నించ గలవు.

పక్కా వాద్యగాడు: వాయిద్యానికి విరామం లేదు. మహా ఘనత వహించి భ్రష్టావు కాగలవు. తరవాత 'భట్' అదృశ్యమగును, పరులను ఆకాశానికెత్తగలవు. అక్కణ్ణించి మహోత్సుకంగా కిందికి పడెయ్య గలవు. వంతలో నీ అంత వాడు లేడు. కళ్లలో దుమ్ము కొట్టటంలో నేర్పరివి కాగలవు. (భజనే మోదజనకమురా!)

జర్నలిస్టు: కలంరానికాలం.

(ఫలితాల్లో కబంధ హస్తాలు (కుండలీ కరణాలు) ఆక్రమించిన భాగాలు మిని గుణించిన జ్యోతిష్కుడి బుర్రలోని ఆశ్చర్యార్థకాలు.)

# ★ క్షణంలో సగం ★

"శారద"

"చదువుకోటం ఉద్యోగాల కోసమే అయితే వ్యర్థం' అని విద్యారావు విద్యార్థుల కుపదేశించారు. అయితే తప్పకుండా ఆపర్కాల కోసం అయివుండాలన్నది నా దీపం. కాని ఎవడి భార్య ఊరుకుంటుంది, ఉద్యోగం మాని ఊరుకోటానికి? అని అడిగింది గృహిణి. నా గృహిణి పాతకాలం మనిషి. అన్నం పెట్టక పోయినా, పౌడరు డబ్బాలు, టెర్యా చీరెలు కొనాలా?- అయితే వేదాంతరావు అభిప్రాయం కూడా వినదగ్గదే. ఆయన ఈ విషయమై రేపో మాపో అధికార ప్రకటన చెయ్యగలడు. అధికారం అనగానే, ఎన్నికలూ, రిజిస్టర్ నోటీసులూ, ఇంజెక్షన్ ఆర్డర్లూ జ్ఞాపకం రావటం ఎంచేతా? నా బుర్రకేదో తుప్పు పట్టిందేమో?

అయినా పత్రికలున్నాయి కదా వొదిలించటానికి అనుకుంటూ గోడకేసి వెళ్ళాను. షాపుల్లో షో బాక్సుల్లో నిగనిగలాడే దీపాల ముందు రంగు రంగుల పత్రికలు వేళ్ళాడుతున్నాయి. ముప్పైఏళ్ల బాలుడూ, పాతికేళ్ల బాలికలూ. పిల్లల పత్రికల్లో గాద్రంకం కాశీ మజిలీలూ, స్వతంత్ర "భారత సైట్సు" కథలూ ఇంటరెస్టుగా చదువుతూ పోతున్నారు. నిజంగా, ఏ క్వాలిఫికేషనూ, అర్హత అక్కర్లేనిది పిల్లల పత్రిక ఎడిటింగ్ కదా. అని సంభ్రమాశ్చర్యాలతో ముందుకు సాగాను. అభ్యుదయం...అందులోనూ పిల్లల పత్రికల్లో... జనతా ఎక్స్‌ప్రెస్ వేగంతో వొచ్చినందుకు ఏ ఆంధ్రుడు కానీ, సంతోషించకుండా ఉంటాడా?

ఇంకొక్క అవున్స బియ్యం రేషన్‌లో తగ్గించటానికి కారణాలు చెప్పవలసిన దుర్గతికి విచారిస్తూ, రేపు వేదాంతరావు ప్రకటన ఇలా ఉంటుందిట 'రేషన్ ఎక్కువై ప్రజ మదించి, కామక్రోధాలు పెరిగి, 'రేషన్' పెంచితే రేగు రోషాలూ...' కాకుండా, ఎలక్షన్లనాటికి ఏ వోటరూ పోలింగులకి స్వయంగా నడచిరాకుండా నీరసింపించి ప్రతివోటర్నీ పార్లమెంటరీ వర్గీయులే నడిపించుకొచ్చి వారికి సేవచేస్తూ వోటువేయించుకోడానికి అనువుగానూ... గల ఉదాత్త మానవ శ్రేయోభిలాషత్వమేనని ఉండగలదట. ఇది అనధికార గాలివార్త. దీన్ని యథాతథంగా నమ్మవద్దని మనవి.

'నేను వెళ్ళి ట్రాము క్రింద పడతాన'న్నాడు కాలేజీలో సీటుదొరకని ఓ నిర్భాగ్యుడు. ఎందుకైనా మంచిది; రైలుకింద పడాలనే బుద్ధి నీకు కలగనందుకు మా ధన్యవాదాలు. అని ఎం.ఎస్.ఎం. ప్రయాణీకుల సంఘం తీర్మానించింది. ఆ విద్యార్థి ఆత్మహత్య మానేశాడు. కారణం, ఏ వేగమూ లేని ట్రాముకిందపడితే పరువునష్టం అనుకున్నాడు గావును. మదరాసులో ఇళ్లు దొరకని వారందరికీ, వనమహోత్సవ ప్రణాళిక జయప్రదమైన తక్షణం చెట్లనీడ అయినా చూపలేక 'పోలేమనే' వాగ్దానాన్ని ఆశాఖ (ఇదీ తరుశాఖే అవవొచ్చు) అధ్యక్ష కార్యదర్శులు శ్రద్ధగా పరిశీలిస్తున్నారట.

వొచ్చింది. వొ చ్చిం ది. అన్నాడు మా అబ్బాయి సుప్రీం తీర్పు. ఏమిట్రా అది అని నే నడగలేదు. ఏదైనా కొత్త జానపద చిత్రం విడుదలైందేమోనని అనుమానించాను. కాని ఆగస్టు పదిహేను వచ్చింది అన్నాడు మావాడు. కొత్తబట్టలు కావాలన్నాడు. కొరియా యుద్ధం—రా! అన్నారు వ్యాపారస్తులు దీపాలు పెట్టానన్నాడు. 'టిబెట్టు దండయాత్ర'అన్నారు బ్లాక్‌మార్కెట్టువాళ్ళు. జండాలన్నా ఇస్తారా? అని అడిగాడు. 'పంచాయితీ ఎన్నికలు'అన్నారు ఖద్దరు సంఘీయులు.

వాళ్ళమ్మ, రాంభజన చేసుకోమంది ఖర్చు లేని పని అని. పైగా ఆవేళ నిరాహారదీక్షకూడ పూని మావాడు 6 ఔన్సులు బియ్యం ఆదా చేసి, అర్ధశేరు కాఫీ ఆరగించాడు.

కొరియా యుద్ధంలో, పెట్రోలుకు బదులు మంచినూనె, తుపాకులకి బదులు సర్విపుల్లలు, తూటాలకి బదులు బెండకాయ గింజలూ. భాష్ప వాయువుకు బదులు మిరపకాయ కారం వాడుతున్నారల్లే వుంది, బజారు ధరలు చూస్తే అన్నారు ఉద్ధరణ సంఘం అధ్యక్షుడు వివేకరావు వూహించి. కావచ్చు, కాకపోవచ్చు, అని నేడో రేపో పత్రికా విలేఖరుల సమావేశంలో ఆహారమంత్రి ఓ ప్రకటన చెయ్యవచ్చు.

రసావేశం వుప్పొంగి వ్రాసిన ఓ ప్రణయకథని రచయిత పత్రికకి పంపిస్తే, అందులోని కథానాయిక దైయ్యమై ఎడిటర్ని పట్టుకున్నది. కారణం బతికుండగా ఆ కథానాయికి ప్రేమని విఫలంచేసి కథని ట్రాజడీ చెయ్యడం గావునని రచయిత దాన్ని మళ్ళీ సుఖాంతం చేసేడు. ఆ రచయిత తన పత్రిక్కి కథలు పంపకుండా వున్నంతకాలం నెలకి ఇరవై రూపాయిల రెమ్యూనరేషన్ ఇస్తానని ఆఎడిటరు వాగ్దానం చేసేడుట.

---

ప్రొఫెసర్ ఎ. యం. బ్లాక్‌మన్, మిస్టర్ యం. ఆర్ ఆల్ఫ్రెడ్ అనే ఇరువురు బ్రిటిష్ భూగర్భ శాస్త్రజ్ఞులు ఆరు నెలలపాటు ఈజిప్టు దేశంలో ఒక పురాతన సమాధిలో నివాసంచేసి ప్రస్తుతం బయటికి వచ్చారు. ఈ ఆరు నెలల సమాధి కాపురంలో ఒక్కసారైనా వారు పత్రిక ముఖంచూచి ఎరుగరు. రేడియో విన్నపాపాన పోలేదు. 'మీంన్ రాక్ సమాధులు' గత శతాబ్దం రెండవ భాగంలో కనిపెట్టబడినవి. వాటిని పరిశోధించేందుకు వీరిద్దరూ ప్రయత్నించారు. మిగతా ప్రపంచంతో వేరే సంబంధం లేకపోయినా, తమ పరిశోధనల కాలంలో ప్రతిరోజూ నీరు దాదాపు గంటన్నర ప్రయాణంచేసి, ఒక బైరాగుల మఠంవగ్గిరనుంచి గాడిదమీద నీరు మోయించుకొని తెచ్చుకోవలసి వచ్చేదట.